# తొలి వెలుగు

మంగళవారం,
19 అక్టోబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## 4బాల్స్.. 4వికెట్స్




దుబాయ్,తొలివెలుగు:టీ-20 వరల్డ్ కప్‌లో అద్భుతం చేశాడు ఐర్లాండ్ బౌలర్ కర్టిస్ కాంఫర్.నెదర్లాండ్‌ను కంగు తినిపిస్తూ.. వరుసగా 4 బంతుల్లో 4 వికెట్లు తీసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఈ ఫీట్ ఇంతకుముందు రషీద్ ఖాన్, లసిత్ మలింగ సాధించారు.ఇప్పుడు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



# దళిత బంధు ఆపండి




## ● ఈసీ ఆదేశం

షాకిచ్చింది ఎన్నికల సంఘం. రాష్ట్రంలో అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్ లో నిలిపివేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారికి లేఖ రాసింది. ఉప ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభానికి లోను కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది ఈసీ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



న్యూ ఢిల్లీ, తొలివెలుగు:

దళిత బంధు చైర్మన్ మోత్కుపల్లి నర్సింహులు అలా పార్టీలోకి వచ్చారో లేదో... ఇంకోవైపు కేసీఆర్‌కు

# ప్లీనరీ..

## పక్కా కిరికిరి





హైదరాబాద్, తొలివెలుగు:

ఈనెల 30న హుజూరాబాద్ ఉప ఎన్నికకు పోలింగ్..ఇంకా కొద్ది రోజులే ఉంది.పైకి గెలుపుపై ధీమాగా ఉన్న కేసీఆర్ కు లోపల ఓటమి భయం వెంటాడుతున్నట్లు కనిపిస్తోంది.సరిగ్గా పోలింగ్‌కు 5 రోజుల ముందు ఈనెల 25న ప్లీనరీ ఏర్పాటు చేయడమే అందుకు నిదర్శనం. హుజూరాబాద్

- ● హుజూరాబాద్ ఓటమిని గ్రహించారా..?
- ● బైపోల్ కు ముందే ప్లీనరీ దేనికి సంకేతం..?
- ● అసంతృప్తులను సైలెంట్ చేసే ప్రయత్నమా..?
- ● నెల రోజుల ముందే విజయ గర్జన..?
- ● ఓడితే సభ ఉంటుందా?లేదా..?
- ● సారూ..ఏంటీ కన్ఫ్యూజన్..!

ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని..మండలాల వారీగా ఎమ్మెల్యేలను,మంత్రులను ఇంచార్జులుగా నియమించారు కేసీఆర్. అసెంబ్లీ జరుగుతున్నా..దసరా పండుగ వచ్చినా..పార్టీ ఎల్పీ

కేసీఆర్ సర్కార్ పై ప్రతిపక్షాల ముప్పేట దాడి జరుగుతోంది. ఇప్పటికే ప్రజల్లో కేసీఆర్ పైనా, టీఆర్ఎస్ పైనా తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. అంతేకాకుండా హుజూరాబాద్ ఫలితాలు కూడా ప్రతికూలంగా వస్తాయనే అనుమానంతో ఈలోపే ప్లీనరీని పూర్తి చేసుకునేలక్ష్యంలో భాగంగానే.. కుదించిన ప్రతినిధుల సంఖ్యతో జరిపిమమ అనిపించాలనేదే కేసీఆర్ వ్యూహమని విశ్లేషకుల అంచనా. నిజానికి 6వేల మంది ప్రతినిధులతో ప్లీనరీ జరపడం టీఆర్ఎస్ చరిత్రలో ఇదే మొదటిసారి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## హరీష్‌కు అవమానం



గజ్వేల్, తొలివెలుగు:
అదిగో ఇదిగో అంటూ మాట దాటేయడమే తప్ప..రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ జరిగి చాలా కాలమే అయింది. మరి..లబ్ధిదారులు ఊరుకుంటారా..?తాజాగా సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం కొనూరు గ్రామస్తులు రోడ్డెక్కారు. రెండు నెలల్లో కట్టిస్తామని చెప్పి మూడేళ్లు గడుస్తున్నా ఇళ్లు కేటాయించకపోవడంపై గ్రామస్తులు మండిపడ్డారు.పైగా తమ గ్రామాన్ని హరీష్‌రావు దత్తత తీసుకున్నారని గుర్తుచేశారు. హామీ అమలుపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ హరీష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వెంటనే తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దిగి వచ్చిన జీహెచ్‌ఎంసీ!

### తొలి వెలుగు ఎఫెక్ట్



హైదరాబాద్, తొలివెలుగు:

తొలి వెలుగు వరుస కథనాలకు జీహెచ్ఎంసీ ఉక్కిరి బిక్కిరైపోయింది. మంత్రి తలసానికి భయపడి ఉప్పల్ చౌరస్తాలో అక్రమ నిర్మాణాలపై చోద్యం చూస్తున్న బాగోతాన్నితొలివెలుగు వెలుగు లోకి తేవడంతో బల్దియా పరువుపోయింది.ఆధారాలతో సహా తొలి వెలుగు కథనాలు ప్రసారం చేసినా..జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వీడకపోవడం తో నగరవాసులు సోషల్ మీడియా వేదికగా దండయాత్ర చేశారు.మేము కూడా అక్రమ నిర్మాణలు చేపడితే ఊరుకుంటారా అంటూ నిలదీయడంతో.. జీహెచ్ ఎంసీకి దిమ్మతిరిగిపోయింది.దీంతో ఆలస్యంగా నైనా దిగి వచ్చింది. ఉప్పల్ చౌరస్తాలో మంత్రి తలసాని అనుచరులు అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ మాల్‌పై చర్యలకు దిగింది. ఇప్పటికే పరువు పోయినప్పటికీ మంత్రి ఆగ్రహానికి ఎక్కడ గురి కావాల్సి వస్తుందేమోనన్నభయం పట్టుకుందో ఏమో.. జీహెచ్ఎంసీ అధికారులు తూతూ మాంత్రంగానే అక్రమ నిర్మాణాన్ని కూల్చి వెళ్లారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అబ్బబ్బ.. నెవర్ బిఫోర్!

### ● తెగ మోసేసారు.. పదవి పక్కా!



హైదరాబాద్, తొలివెలుగు:
మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఎట్టకేలకు టీఆర్ఎస్ గూటికి చేరారు. తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ కండువా కప్పిఆయన్నుపార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మోత్కుపల్లిని ఆకాశానికెత్తారు కేసీఆర్.పార్టీలో చేరక పోయినా ఇన్నాళ్లు తనను కీర్తించుకుంటూ వచ్చిన మోత్కుపల్లి రుణంతీర్చుకోవాలనేమో అన్నట్టుగా ఆయన్ను తెగపొగిడారు. మోత్కుపల్లి అణగారిన ప్రజల వాయిస్ అని ప్రశంసల వర్షం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## త్వరలో తెలంగాణ ఎన్నికలు.. రేవంత్



హైదరాబాద్, తొలివెలుగు :

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక తర్వాత టీఆర్ఎస్‌లో తిరుగుబాటు తప్పదని జోస్యం చెప్పారు. సీఎల్పీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ లో విజయ గర్జన సభ పెడతానని కేసీఆర్ ప్రకటించడం.. రాబోయే తిరుగుబాటును ఎదుర్కోడానికేనని అభిప్రాయపడ్డారు.పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కేసీఆర్ భయంగా ఉన్నారని అది బయటపడకుండా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఇవే ఆ పార్టీకి చివరి సభలు అవుతాయని ఎద్దేవా చేశారు రేవంత్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మాకు మేమే సాటి..



హైదరాబాద్, తొలివెలుగు:
హుజురాబాద్‌లో గెలిచేది మనమే అని, రాష్ట్రంలో టిఆర్ఎస్‌ను కొట్టి శక్తి ఎవరికీ లేదని అన్నారు మంత్రి కేటీఆర్.దేశంలోఎక్కడాలేని సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణ సమీక్ష సమావేశంజరిగింది. ఈ సమావేశంలో నేతలతో ప్లీనరీ ఏర్పాట్లపై కేటీఆర్ సమీక్షించారు. అలాగే వచ్చే నెల 15న వరంగల్‌లో జరగ బోయే తెలంగాణ విజయగర్జన బహిరంగసభ విషయమై చర్చించారు.

## యాదాద్రి పర్యటనకు కేసీఆర్

యాదాద్రి,తొలివెలుగు: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి పర్యటనకు వెళ్తున్నారు.యాదాద్రి పునర్నిర్మాణం పనులు దాదాపుగా పూర్తి కావడంతో..మరోసారి కేసీఆర్ వాటిని పరిశీలిస్తారు. యాదాద్రి పున: ప్రారంభం తేదీ ముహూర్తాన్ని ఇప్పటికే చినజీయర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గులాబీ.. షరాబీ

- ● తెలంగాణలో మద్యం సిండికేట్లు
- ● కుడి చేత్తో ఇచ్చి.. ఎడమ చేత్తో దోపిడీ
- ● నెలకు ఒక్కో మండలంలో రూ.2 కోట్లు స్వాహా
- ● బెల్టు షాపుల మాటున గులాబీల దందా



హైదరాబాద్, తొలివెలుగు:

రైతు బంధు, దళిత బంధు అంటూ ఓవైపు డబ్బులు ఇస్తూ... ఇంకోవైపు మందు బంధుతో తిరిగి ఆ డబ్బులను లాగేసుకుంటున్నారు టీఆర్ఎస్ నేతలు. ఉమ్మడి వరంగల్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో మద్యం దందా జోరుగా సాగుతోంది. వైన్‌షాపులు సిండికేట్ అయి బెల్ట్ షాపుల్లో ఎమ్మార్పీ కంటే రూ.30 నుంచి రూ.50 వరకు అధికంగా అమ్ముకుంటున్నారు. మొదటి లాక్‌డౌన్ విధించినప్పటి నుంచి ఈ దందా జరుగుతోంది. దీనివెనుక ఎవరున్నారా అని ఆరా తీస్తే గులాబీ లీడర్ల గూడు పుఠాణీ బయటపడింది. ఏపీలోఅధిక రేట్లు పెంచి ప్రభుత్వఖజానా నింపుకుంటుంటే.. తెలంగాణలో మాత్రం టీఆర్ఎస్ నేతల జేబులు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చంద్రుడ్ని చూస్తూ..!

ఘజియాబాద్,తొలివెలుగు: ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లో విషాదం చోటు చేసుకుంది. సత్యనారాయణ,సూర్యనారాయణ అనే కవలలు భవనం పైనుంచి పడి మరణించారు.తమిళనాడుకు చెందిన కుటుంబం రెండేళ్ల క్రితం ఘజియాబాద్ కు వెళ్లి జీవనం సాగిస్తోంది. సిద్ధార్థ్ విహార్ కాంప్లెక్స్‌లోని 25వ అంతస్తులో ఉంటోంది.అయితే కవలలు ఫోన్‌లో గేమ్స్ ఆడుతుండగా తల్లి మందలించింది. కాసేపు బాగానే ఉన్నారు. కానీ..తర్వాత మళ్లీ బాల్కనీ దగ్గరకు వెళ్లారు.బాల్కనీలో ఓ ప్లాస్టిక్ చైర్,దానిపై మరో కుర్చీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

